News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :28 | ఖమ్మం | మంగళవారం, మార్చి 18, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# బీసీలకు 42%
## విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లు



### బిల్లుకు ఆమోదం తెలిపిన అసెంబ్లీ
రాష్ట్రంలో 56.33% బీసీ జనాభా ఉంది
ప్రతి ఏటా ఫిబ్రవరి 4న సోషల్ జస్టిస్ డే
కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడే బిల్లు
కలిసి వచ్చిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు
కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
ప్రధాని అపాయింట్‌మెంట్ ఇప్పించాలె
అన్ని పార్టీల వాళ్లు వెళ్లి కలిసి
పార్లమెంటులో పెట్టాలని కోరుదాం
అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

### ఢిల్లీలో పోరాటానికి సిద్ధం
బీసీ బిల్లుకు సంపూర్ణంగా మద్దతిస్తున్నం
ప్రభుత్వ కాంట్రాక్టుల్లోనూ
బీసీలకు 42 % రిజర్వేషన్ ఇవ్వండి
బడ్జెట్‌లో బీసీ సబ్ ప్లాన్ ను చేర్చండి
మాజీ మంత్రి హరీశ్‌రావు

### రెండు పార్టీల డ్రామాలో
## బీసీలు బలి
సుప్రీం తీర్పును బూచిగా
చూపించి తప్పించుకునే ప్రయత్నం
మంచిపని చేసే ముందు
పాజిటివ్ గా ఆలోచన చేయాలి
బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్



## పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం
### 5 లక్షల మందికి ఉపాధి కల్పనే లక్ష్యం
### జూన్ 2న లబ్ధిదారుల జాబితా
### అబద్ధాల పునాదులపై ప్రభుత్వాన్ని నడపలేం
### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
### 'రాజీవ్ యువ వికాసం' పథకం ప్రారంభం

రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తేనే ప్రజలకు తమపై నమ్మకం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.6 వేల కోట్లతో 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి ఈ పథకం ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. సోమవారం సాయంత్రం అసెంబ్లీ ఆవరణలో యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "చదువుకుని చైతన్యం ఉన్నవారికి రూ.4 లక్షల వరకూ ఈ పథకం కింద ఇస్తున్నాం. ప్రతి నియోజక వర్గానికి 4 వేల నుంచి 5 వేల మందికి పని కల్పించవచ్చు. అయితే, ఐదంతస్తుల భవనం ఉన్నవారికి ఈ పథకం వర్తింపజేస్తామంటే కుదరదు. గతంలో అలా చేసినవారు ఎక్కడున్నారో మీరు చూశారు. అర్హులైన నిరుద్యోగులకు ఈ పథకం అందాలి.

**ఆర్థికంగా చాలా ఇబ్బందులున్నాయి...**

ఆర్థికంగా చాలా ఇబ్బందులున్నందువల్ల ప్రజలకు వాస్తవాలను వివరించి దుబారాను తగ్గించాలని కార్యాచరణ నిర్ణయించుకున్నాం.

వివరాలు 2లో..

### తెలంగాణ ప్రజా ప్రతినిధులకు
## టీటీడీ శుభవార్త

- ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం
- మార్చి 24 నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు
- సోమ, మంగళవారాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం
- బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం



వివరాలు 2లో..

## కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ

- అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం
- కేటీఆర్, హరీశ్ రావుతో తీన్మార్ మల్లన్న సమావేశం
- బీసీ నేతలతో కలిసి కేటీఆర్‌కు మల్లన్న మెమొరాండం



వివరాలు 2లో..

### మాకు చాలా విషయాలు తెలుసు...
## వాస్తవాలు చెబితే రేవంత్ రెడ్డికి ఇబ్బందులు తప్పవు



- బీజేపీ నేతలతో రహస్య సమావేశాలను ఎందుకు ఖండించడం లేదని ప్రశ్న
- రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- రేవంత్ రెడ్డి బడ్జెట్ కంటే ముందే నేరాన్ని అంగీకరించి అప్రూవర్‌గా మారాడని వ్యాఖ్య

"మాకు చాలా విషయాలు తెలుసు. మేం వాస్తవాలు చెబితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇబ్బందులు తప్పవు" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీజేపీ నేతలతో రహస్య సమావేశాలను ఆయన ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు.

రహస్య భేటీలు

వివరాలు 2లో..

## ఐటీ రంగంలో సంచలన ప్రకటనలు

- కాగ్నిజెంట్‌పై త్వరలో వెల్లడి
- టీసీఎస్‌కు భూములు కేటాయిస్తాం
- మండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం



విశాఖపట్నంలోని ఐటీ పార్క్‌లో 54 కంపెనీలకు 295.68 ఎకరాల భూమిని కేటాయించామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఇప్పుడు వాటిలో 41 కంపెనీలు కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయన్నారు. ఐటీ రంగంలో పెద్ద%రి%ఎత్తున పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ రంగంలో సంచలన ప్రకటనలు వస్తాయని పేర్కొన్నారు. టాప్-100 డెవలపర్స్, ఐటీ కంపెనీలు, బీపీవోలు.. ఫార్చ్యూన్-2500 కంపెనీలతో సంప్రదింపులు జరుగుతున్నాయని వివరించారు. విశాఖ ఐటీ పార్క్‌లో ప్రైవేటు కంపెనీలకు కేటాయించిన భూములు, కంపెనీల వివరాలపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా 'రాష్ట్రానికి ఐటీ రంగం చాలా కీలకమైంది. భూముల కేటాయింపులో అనవసర నిబంధనలతో కంపెనీలను ఇబ్బంది పెట్టే ఆలోచన లేదు. వేరువేరు అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రోత్సాహకాలు అందిస్తాం. టీసీఎస్, కాండ్యుయెంట్, విప్రో, ఇన్ఫోసిస్, డెలాయిట్ వంటి సంస్థలకు ఒకరకమైన కేటాయింపులు ఉంటాయి. కొంత భూమిని ఇంటిగ్రేటెడ్ యాక్టివిటీ, ఫుడ్ కోర్ట్స్, బేసిక్ రిటైలింగ్ యాక్టివిటీస్

వివరాలు 2లో..

## వైవీ సుబ్బారెడ్డి తల్లి మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



- అనారోగ్యంతో బాధపడుతున్న వైవీ సుబ్బారెడ్డి తల్లి
- సోమవారం వేకువజామున కన్నుమూత
- మేదరమెట్లలో అంత్యక్రియలు
- హాజరుకానున్న జగన్!

వివరాలు 2లో..

### అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి..
## గాంధీ భవన్‌లా కాదు



- సభను నడపడంలో ప్రభుత్వం విఫలమైందన్న అక్బరుద్దీన్
- సభలో మాట్లాడదామంటే మైక్ ఇవ్వడం లేదని ఆగ్రహం
- సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం కూడా ఇవ్వలేదని వ్యాఖ్య

వివరాలు 2లో..

### పునర్విభజన అంశంపై
### తెలంగాణ ప్రభుత్వం అఖిల పక్షం...
## ఆ రెండు పార్టీలు దూరం

- మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సమావేశం
- హాజరైన సీపీఎం, సీపీఐ, మజ్లిస్ పార్టీల ప్రతినిధులు
- హాజరుకాని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

వివరాలు 2లో..



## తప్పు మీది కాదు... ఈవీఎంలది



- కూటమి ప్రభుత్వంపై రోజా విమర్శలు
- రాష్ట్రంలో మెడికల్ కాలేజీలకు మంగళం పాడేశారని వెల్లడి
- స్కూళ్లను కూడా ఎత్తివేస్తున్నారంటూ విమర్శలు
- బాగుందయ్యా బాగుంది అంటూ వ్యంగ్యం

వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా కూటమి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో వైద్య కళాశా లలకు మంగళం పాడేశారని, రైతు భరోసా కేంద్రాలను కూడా ఎత్తివేస్తున్నారని, ఇప్పుడు పాఠశాలల వంతు వచ్చిందని పేర్కొన్నారు. అయినా, విద్య ప్రభుత్వ బాధ్యత కాదు అని మీరు ముందే చెప్పారు లెండి... తప్పు మీది కాదు, తప్పంతా ఈవీఎంలదే అని ఎద్దేవా చేశారు. "ఐదు

వివరాలు 2లో..

## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో రూ. 250 కోట్ల అవినీతి

- ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు
- ఆ సమయంలో మాట్లాడిన డిప్యూటీ సీఎం
- మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందన్న పవన్

వివరాలు 2లో..



# విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

హైదరాబాద్: బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన బిల్లును శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బడుగులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. 2017లో గత ప్రభుత్వం బీసీలకు 37% రిజర్వేసన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చెప్పారు. ఆ బిల్లును గవర్నర్ కాన్సెంట్ కోసం పంపిందని, గవర్నర్ రాష్ట్ర పతికి పంపారని తెలిపారు.

దానిని ఉపసంహరించుకుంటూ.. కొత్త బిల్లును పంపుతున్నట్టు సీఎం చెప్పారు. 50% రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటులో రాజ్యాంగ సవరణ అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మనందరం పార్టీలకు అతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని సీఎం చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాన మంత్రి అపాయింట్ మెంట్ ఇప్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంటులో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలుద్దామని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోసం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రయత్నించాలని కోరారు.

**ఫిబ్రవరి 4న సోషల్ జస్టిస్ డే**

కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిందని, ఈ ప్రక్రియను గత ఏడాది ఫిబ్రవరి 4 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 4 వ తేదీ వరకు పూర్తి చేసిందని సీఎం చెప్పారు. ఇందుకోసం ప్రతి ఏటా ఫిబ్రవరి 4న రాష్ట్రంలో సోషల్ జస్టిస్ డే జరుపుకొందామని చెప్పారు. వివాదాలకు తావు లేకుండా ఈ బిల్లు అమలయ్యే వరకు అందరం కలిసి శ్రమిద్దామని సీఎం పిలుపునిచ్చారు.

**రాష్ట్రంలో 56.33% బీసీలు**

తెలంగాణలో బీసీల లెక్క తేలిందని, రాష్ట్రంలో 56.36% మంది బీసీలు ఉన్నారని సీఎం చెప్పారు. వారికి 42% రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లుగా తెచ్చామన్నారు. ఈ తీర్మానం సందర్భంగా చర్చలో పాల్గొని సలహాలు ఇచ్చిన గంగుల కమలాకర్, హరీశ్ రావు, పాయల్ శంకర్, కూనంనేని సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం

- **మొదటి పేజి తరువాయి**

ప్రభుత్వ ఆదాయంపై వేసిన అంచనాలు తప్పాయి. అబద్ధాల పునాదులపై ఎన్ని రోజులు ప్రభుత్వాన్ని నడుపుతాం. భారాస పాలనలో పన్నులు సరిగ్గా వసూలు చేయలేదు. ఆదాయం పెంపు గురించి పట్టించుకోలేదు. మేం 14 నెలలుగా గత ప్రభుత్వ విధానంలోనే ఇసుకపై పన్ను వసూలు చేశాం. గత నెల రోజులుగా నేను గట్టిగా దృష్టి పెడితే రోజువారీ ఆదాయం రూ.కోటిన్నర నుంచి రూ.మూడున్నర కోట్లకు పెరిగింది. రాష్ట్ర పన్నుల వసూళ్లలో 88 శాతంతో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉండగా.. మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ 6 లేదా 7వ స్థానంలో ఉంది.

రాష్ట్రంలో సింథటిక్ డ్రగ్స్, కొకైన్ ఎక్కువయ్యాయి. తెలంగాణ సమాజాన్ని అవి భయపెడుతున్నాయి. రాష్ట్రం వేగంగా పంజాబ్‌లా మారిపోతోంది. ఉద్యోగం, ఉపాధి లేక యువత వీటికి బానిసలవుతున్నారు. రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకుని.. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేసేందుకు అందరూ సహకరించాలి. ఐటీఐల్లో అడ్వాన్స్డ్ శిక్షణ కేంద్రాలు ప్రారంభించాం. వీటిలో శిక్షణ పొందినవారికి యువ వికాసంలో ప్రాధాన్యమివ్వాలి. ముస్లిం మైనారిటీలకు వారి వాటా మేరకు పథకాల్లో సముచిత న్యాయం చేస్తాం.

ఆరోపణలు లేకుండా బదిలీలు చేపట్టాం

ఆరోపణలు రాకుండా కలెక్టర్‌ను బదిలీ చేయగలం కానీ, ఒక్క టీచర్‌ను కూడా బదిలీ చేయలేం. అన్ని శాఖల్లో ఏళ్లుగా పేరుకుపోయిన బదిలీలను మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలాంటి ఆరోపణలు రాకుండా చేపట్టాం. 22 వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చాం. 36 వేల మందిని బదిలీ చేశాం. కులగణన చేయడం వల్లే ఎమ్మెల్సీలుగా బలహీనవర్గాలకు చెందిన ఐదుగురు ఎన్నికయ్యారు. ఇది తొలి అడుగు మాత్రమే. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల జాబితాను జూన్ 2న ప్రకటిస్తాం” అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ: భట్టి**

రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు జూన్ 2న ఆర్థిక సాయం మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వెల్లడించారు. యువ వికాసం పోర్టల్ నుంచి దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకొని, మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు సమర్పించాలని నిరుద్యోగులకు ఆయన సూచించారు. “గత ప్రభుత్వ హయాంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగ నోటిఫికేషన్‌లు విడుదల చేయాలని ధర్నాలు చేసే పరిస్థితి ఉండేది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేయడం వల్ల పోటీ పరీక్షలకు ఒకేసారి సిద్ధం కావడం ఇబ్బందిగా ఉందని, నోటిఫికేషన్ల మధ్య కొంచెం విరామం ఇవ్వాలని కోరుతూ ఆందోళన చేసేలా విరివిగా నోటిఫికేషన్లు ఇచ్చే పరిస్థితి తెచ్చాం” అని ఆయన పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగాల కల్పనపై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని కోరారు.

**ఇద్దరు మంత్రుల్ని తొలగిస్తేనే పాలనపై పట్టు వచ్చినట్టా?**

‘పరిపాలనపై మీకు పట్టు వచ్చినట్లు లేద’ని కొందరు మీడియా మిత్రులు అంటున్నారు. పట్టు అంటే ఏంటి? ఇద్దరు మంత్రుల్ని తొలగిస్తేనో లేక ఇద్దరు అధికారులను జైలుకు పంపితేనో పట్టు వచ్చినట్టా? ఉన్నవారందర్నీ సమన్వయం చేసుకుని మంచి పరిపాలన అందిస్తేనే పట్టు వచ్చినట్లు. మంచి పరిపాలన అందించడానికి కొంత సమయం పడుతుంది. విరగ్గొట్టడానికి పెద్దగా సమయం పట్టదు. కట్టడానికే చాలా సమయం పడుతుంది. అందర్నీ కూడగట్టుకుని పరిపాలనను ముందుకు తీసుకెళ్తున్నాం.

**సీఎం రేవంత్‌రెడ్డి**

# ఐటీ రంగంలో సంచలన ప్రకటనలు

- **మొదటి పేజి తరువాయి**

కోసం కంపెనీలకు కేటాయిస్తాం’ అని తెలిపారు.

**కాగ్నిజెంట్ వస్తోంది**

దావోస్‌లో కాగ్నిజెంట్‌తో పాటు మరికొన్ని సంస్థలతో సంప్రదింపులు జరిపామని మంత్రి లోకేశ్ తెలిపారు. ‘కాగ్నిజెంట్‌కు సంబంధించి త్వరలోనే సానుకూల ప్రకటన రాబోతోంది. వైకాపా హయాంలో ఖాళీగా పెట్టిన మిలీనియం టవర్స్‌లో టీసీఎస్ త్వరలో కార్యకలాపాలను ప్రారంభిస్తుంది. వారికి సొంత భవనాల నిర్మాణానికి భూములు కేటాయిస్తాం. ఐటీ కంపెనీలను రాష్ట్రం నుంచి వైకాపా తరిమేసింది. 2019లో ఒక ఫార్చ్యూన్-500 కంపెనీ యజమానిపై వైకాపా ఎంపీలు పార్లమెంటులో ఆరోపణలు చేశారు. దీంతో ఆ కంపెనీ విశాఖలో పెట్టుబడుల ప్రతిపాదనను ఉపసంహరించుకుని పారిపోయింది’ అని పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయాల్లో పాలనా సౌలభ్యం కోసం ఏకీకృత చట్టం

ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పాలనాపరమైన సౌలభ్యం కోసం ఏకీకృత చట్టం తీసుకురావాలని నిర్ణయించినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల హోదా కల్పించేందుకు అనుసరిస్తున్న ప్రమాణాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా.. ‘ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టానికి సవరణ చేయాల్సిన అవసరం ఉంది. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు 2016లో అప్పటి ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. దీనికి ఇప్పటికే ఐదుసార్లు సవరణ జరిగింది. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మళ్లీ సవరించే విషయాన్ని పరిశీలిస్తున్నాం. ఈ చట్టానికి లోబడి అమరావతిలో విట్, ఎస్ఆర్ఎం, విజయనగరంలో సెంచూరియన్, నెల్లూరులో క్రియా విశ్వవిద్యాలయాలు ఏర్పాటయ్యాయి. బ్రౌన్ ఫీల్డ్ విశ్వవిద్యాలయాలకు ప్రాధాన్యత కల్పించడంతో మోహన్‌బాబు, అన్నమాచార్య, గోదావరి గ్లోబల్, ఆదిత్య వర్సిటీలు ఏర్పాటయ్యాయి. అమరావతిలో బిట్స్ ఏర్పాటుకు సిద్ధంగా ఉంది. గవర్నెన్స్ కోసం గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్(గిగ్)ను క్యాబినెట్‌లో ప్రతిపాదించాం. దీనిపై సబ్ కమిటీని నియమించాం. టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్‌తో కలిసి గుడ్ గవర్నెన్స్ కోసం ప్రపంచస్థాయి శిక్షణ సంస్థను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. తమిళనాడులో మనకంటే నాలుగురెట్లు ఎక్కువగా పీహెచ్‌డీ విద్యార్థుల సంఖ్య ఉంది. ఇందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు కూడా ఒక కారణం. ఏఐ, హ్యూమనాయిడ్స్, డీప్‌టెక్ సంస్థలు నెలకొల్పుతాం’ అని పేర్కొన్నారు.

**వైకాపా పెట్టిన ఫీజు బకాయిలు రూ.4,200 కోట్లు**

గత ప్రభుత్వం రూ.4,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వాటిని తాము చెల్లించామన్నారు. 2019లో ఫీజు బకాయిలను 16 నెలల తర్వాతే గత ప్రభుత్వం చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సభ్యులు అడిగిన ప్రశ్నలపై లోకేశ్ మాట్లాడుతూ..‘ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కచ్చితంగా కూటమి ప్రభుత్వం చెల్లిస్తుంది. దీనిపై వాస్తవాలను వినే పరిస్థితిలో వైకాపా లేదు. విద్యారంగంపై చర్చ జరిగితే వైకాపా సభ్యులు ఎందుకు వాకౌట్ చేశారు? ఈ అంశంపై సభలో స్పష్టంగా చెప్పాం. మళ్లీ అవే ఆరోపణలను వైకాపా సభ్యులు చేస్తున్నారు’ అని ఆయన విమర్శించారు.

### పునర్విభజన అంశంపై తెలంగాణ ప్రభుత్వం అఖిల పక్షం...

## ఆ రెండు పార్టీలు దూరం

లోక్ సభ నియోజకవ ర్గాల పునర్విభజనపై తెలంగాణ ప్రభుత్వం అఖి లపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అసెంబ్లీ కమిటీ హాలులో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. సమావేశానికి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, మజ్లిస్ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రతినిధులు హాజరు కాలేదు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలు పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించాయని, దీంతో పునర్విభజన జరిగితే నష్టం జరుగుతుందని అంటున్నారు. ముఖ్యంగా, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పునర్విభజనపై గళమెత్తుతున్నారు.

## తప్పు మీది కాదు... ఈవీఎంలది

- **మొదటి పేజి తరువాయి**

కిలోమీటర్ల పరిధిలో గ్రామంలో ఒకే పాఠశాల ఉండాలా...? గ్రామంలో ఎన్ని బ్రాందీ షాపులైనా, ఎన్ని బెల్ట్ షాపులైనా ఉండొచ్చా...? బాగుందయ్యా బాగుంది అని ఊరంతా గుసగుసలాడుకుంటున్నారని తెలుస్తోంది” అంటూ రోజా సోషల్ మీడియాలో స్పందించారు.

## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో రూ. 250 కోట్ల అవినీతి

ఏపీ ఉపాధి హామీ పథకంలో గత వైసీపీ ప్రభు త్వ హయాంలో భారీగా అవినీతి జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీలో ఆరోపించారు. ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందని పవన్ పేర్కొన్నారు.ప్రభుత్వం ఇప్పటివరకు 564 మండలాల్లో ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిందని తెలిపారు. ఈ పరిశీలన లో అనేక అవకతవకలు బయటపడ్డాయని, ఉపాధి హామీ కింద ఖర్చు చేసిన నిధులపై అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పథకం ద్వారా వచ్చిన నిధులు లబ్ధిదారులకు చేరకుండా కొందరు మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లాయని డిప్యూటీ సీఎం ఆరోపించారు.

ఇప్పటికే మొదలైన ఆడిట్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా మిగిలిన మండలాల్లో కూడా పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పనులను సమీక్షించి, అవినీతికి కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం అనేది కేంద్రం పరిధిలో ఉంటుందని పవన్ వెల్లడించారు.

### తమిళనాడు నిర్వహించే భేటీకి రాష్ట్ర ప్రతినిధుల బృందం వెళుతుంది

లోక్ సభ నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణపై తమిళనాడు నిర్వహించే భేటీకి రాష్ట్ర ప్రతినిధుల బృందం వెళుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి వెల్లడించారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ భేటీకి సీపీఐ, సీపీఎం, మజ్లిస్ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ గైర్హాజరైంది.

సమావేశం ముగిసిన అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ అంశంపై మరిన్ని సమావేశాలు కొనసాగుతాయని తెలిపారు. తమిళనాడు ప్రభుత్వం నిర్వహించే సభకు అన్ని పార్టీల నుంచి ఒక్కొక్కరు సమావేశానికి వెళతారని అన్నారు. కొన్ని పార్టీల గైర్హాజరు తాత్కాలికమేనని, భవిష్యత్తులో అందరూ వస్తారని ఆయన అన్నారు.

## కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ

అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బహిష్కృతనేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమా ర్)... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావుతో భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ నేతలను కోరారు. బీసీ నేతలతో కలిసి కేటీఆర్‌కు మల్లన్న మెమొరాండం అందించారు. అలాగే బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ వేదికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ పార్టీ నేతలను కోరారు. వీరి భేటీపై సోషల్ మీడియాలో భిన్నస్వరాలు వినిపిస్తున్నా యి. కాగా, పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో మల్లన్నను ఈ నెల 1న పార్టీ నుంచి కాంగ్రెస్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 5న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలని పేర్కొంది. అయితే, తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాలేదు. అందుకే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

### అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి..

## గాంధీ భవన్‌లా కాదు

అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి, కానీ గాంధీ భవన్‌లా కాదని మజ్లిస్ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. సభ నడుపుతున్న తీరును నిరసిస్తూ మజ్లిస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు. శాసనసభను నడపడంలో ప్రభుత్వం విఫలమైందని అక్బరుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. సభలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా? అని ప్రశ్నించారు. ఇది గాంధీ భవన్ కాదు... తెలంగాణ శాసనసభ అని గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు.

సభలో మాట్లాడదామంటే మైక్ ఇవ్వడం లేదని వాపోయారు.

అధికార పార్టీ ఇలా చేయడం సరికాదని అన్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రశ్నలను కూడా మార్చుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మజ్లిస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

### మాకు చాలా విషయాలు తెలుసు... వాస్తవాలు

## చెబితే రేవంత్ రెడ్డికి ఇబ్బందులు తప్పవు

- **మొదటి పేజి తరువాయి**

అవాస్తవమైతే ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి రూ. 70 వేల కోట్ల ఆదాయం తగ్గిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించారని వెల్లడించారు. ఇంతకంటే రాష్ట్రానికి ఘోర అవమానం మరొకటి ఉండదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి బడ్జెట్ కంటే ముందే నేరాన్ని అంగీకరించి అప్రూవర్‌గా మారారని అన్నారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అట్టర్ ఫ్లాప్ అని అంగీకరించినట్లేనని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడానికి ముఖ్యమంత్రి అవలంబిస్తోన్న విధానాలే కారణమని ఆయన అన్నారు. కేసీఆర్ మీద ద్వేషంతో కాళేశ్వరం ప్రాజెక్టును బంద్ పెట్టి సాగును నాశనం చేశారని మండిపడ్డారు. ఫార్ములా ఈ-రేస్ వద్దని చెప్పిన ముఖ్యమంత్రి నగరంలో అందాల పోటీల నిర్వహణతో ఏం సాధిస్తారని ప్రశ్నించారు. అందాల పోటీలకు రూ. 2 వేల కోట్లు ఖర్చు చేసే బదులు మహిళలకు రూ. 2,500 చొప్పున ఇవ్వాలని సూచించారు. ఈ రేస్ వ్యవహారంలో తాను ఎలాంటి తప్పు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చాక మళ్లీ కేసును విచారిస్తామని అన్నారు.

## తెలంగాణ ప్రజా ప్రతినిధులకు టీటీడీ శుభవార్త

తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు ఉంటాయని టీటీడీ వెల్లడించింది. కాగా, గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రజాప్రతినిధులను అప్పటి టీటీడీ పాలకులు, అధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, టీటీడీ ఛైర్మన్ బీఅర్ నాయుడు ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు స్వీకరించే విధానం అమలు కానుంది.సోమ, మంగళవారాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం కేటాయింపు ఉంటుంది. అలాగే బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం ఉంటుంది. ఒక ప్రజాప్రతినిధి తాలూకు ఒక సిఫార్సు లేఖపై ఆరుగురికి మించకుండా దర్శన అవకాశం కేటాయించనుంది. ఏపీ ప్రజా ప్రతినిధులకు ఇకపై సోమవారం దర్శనానికి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. దానికి బదులుగా ఆదివారం దర్శనం కోసం శనివారం నాడు టీటీడీ లేఖలు స్వీకరించనుంది. సుదీర్ఘంగా చర్చించి, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు టీటీడీ వెల్లడించింది. ఈ మార్పులను దృష్టిలో ఉంచుకొని సిబ్బందికి సహకరించాలని భక్తులను టీటీడీ కోరింది.

## వైవీ సుబ్బారెడ్డి తల్లి మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తల్లి య ర్రం పిచ్చమ్మ (85) ఈ వేకువజామున కన్నుమూసిన సంగతి తెలిసిందే. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.వైవీ సుబ్బారెడ్డికి మాతృవియోగం కలగడం పట్ల వైసీపీ అధినేత జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పిచ్చమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. కాగా, వైవీ సుబ్బారెడ్డి తల్లి అంత్యక్రియలు రేపు బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఉదయం 10.30 గంటలకు జరగనున్నాయి. పిచ్చమ్మ అంత్యక్రియలకు జగన్ కూడా హాజరవుతారని తెలుస్తోంది.

## సిఎస్ రెడ్డి సౌజన్యంతో ఆర్థిక సహాయం అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 17. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూర్రు గ్రామ లో పటం లింగమ్మ అనారోగ్యంతో ఇటీవలే పరమపదించినారు వారి కుటుంబాని పరామర్శించి వారి కూతురు శారద గారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ పారిశ్రామికవేత బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు %జచీ =వ౧౧౨% గారు ఇట్టి కార్యక్రమంలో పటం వెంకటయ్య బుర్ర మల్లేశం చిలకమ్మా రి కనక చారి ఆవుల సత్యనారాయణ ఆవుల అంజయ్య జి నకుల వెంకటేశం జినకల మల్లయ్య బొలుగుల భాగ్య బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుల బిక్షపతి బిజెపి సోషల్ మీడియా కృష్ణ యాదవ్ గ్రామస్తులు సంతాపం తెలియజేశారు

## మా రిజర్వేషన్ హకులను మాకే కల్పించాలి




మార్చ్ 17 ( సీ కే న్యూస్) చేగుంట :మెదక్ జిల్లా హెడ్ క్వార్టర్స్ లో రాందాస్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది ఎంఆర్పిఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ. మండల ఉపాధ్యక్షులు నీల రాములు మాదిగ. మండల సలహాదారులు కోన్మండ శంకర్ మాదిగ. కోన్మండ సంజీవులు చిన్నచిన్నూరు గ్రామ కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొనడం జరిగింది

30 ఏళ్ల పోరాటంలో ఏ బి సి డి వర్గీకరణ ఒకలిక్కి వచ్చిన సందర్భంగా దాన్ని గవర్నమెంట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ తోటి దీక్షలు కొనసాగుతున్నాయి అందులో భాగంగా దీక్షలో పాల్గొనడం జరిగింది రేవంత్ రెడ్డి ని వెంటనే అమలు చేయాలని మాదిగలకు 11 శాతం రావాలని డిమాండ్ చేయడం జరిగింది. జై మాదిగ జై జై మాదిగ. మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మరో పోరాటం తప్పదు ఎమ్మార్పీఎస్

- మాదిగల వలన గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులకు పడుతుంది
- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ



సీకే న్యూస్ మార్చి 17 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్

స్థానిక ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ గారి ఆధ్వర్యంలో 9వ రోజుకు చేరుకున్నాయి .

కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ
ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకుండా ఉన్నత ఉద్యోగాల ఫలితాలను వెల్లడించి. మొదటినుండి తనకు అన్ని విధాలుగా అండగా ఉండి రాజకీయంగా ఎదగడానికి బిక్ష పెట్టిన మాదిగ జాతిని మోసం చేసిన మోసగాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతికి న్యాయం చేస్తానని నిండు శాసనసభలో మాట్లాడి నేడు దాన్ని విస్మరించి దగకోర్ ముఖ్యమంత్రిగా మాదిగ జాతిని విస్మరించి మాలలకు ఒత్తసు పలికిన సందర్భంగా ఇట్లాంటి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిన్ను రాజకీయంగా భూస్థాపితం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. ఇకనైనా. సోయి తెచ్చుకొని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించి ప్రతి ఉద్యోగంలో మాదిగలకు రిజర్వేషన్ల వాటా కల్పించాలని డిమాండ్ చేస్తున్నము లేనిపక్షంలో మాదిగల ఆగ్రాహానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని గుర్తు చేస్తున్నాము..

కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ గంగారపు బిక్షపతి మాదిగ, గంగారపు రాజేందర్ మాదిగ, ఇంద కృష్ణ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మికి న్యాయం చేయాలని జడ్పీ సెంటర్ లో మహిళల నిరసన




సి కె న్యూస్ ప్రతినిధి:బాధితురాలు లక్ష్మికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా పరిషత్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు నిరసన ప్రకటించారు. జిల్లా పరిషత్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించి , ప్ల కార్డులు చేబుని , లక్ష్మి కు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , కార్యదర్శి స్పందన , గౌరవ సలహాదారులు అమృత భవాని మాట్లాడుతూ రఘునాధపాలెం మండలం పువ్వాడ ఉదయ నగర్ కు చెందిన లక్ష్మీ తన భర్త ప్రసాద్ తో కిరాణా షాపు నడుపుకుంటూ జీవిస్తుండగా , పువ్వాడ ఉదయ నగర్ కు చెందిన సంగ పంగా నరసింహారావు అనే వ్యక్తి మాయమాటలతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి లక్ష్మీను శారీరికంగా లొంగ తీసుకున్నా డని ఆరోపించారు. తన భర్త ప్రసాద్ తనను ఇంటి నుండి ఇంటి బహిష్కరించారని తెలిపారు. దీంతో లక్ష్మి నరసింహారావును కలిసి , తనను భార్యగా స్వీకరించి , ఏలుకోవాలని కోరగా నరసింహారావు .....పువ్వాడ ఉదయ నగర్ మాజీ సర్పంచ్ లలిత , కాంపాటి రవిలు లక్ష్మీ ను బెదిరించారని విమర్శించారు. బాధితురాలు లక్ష్మి మాట్లాడుతూ మోసపూరిత మాటలతో నన్ను నమ్మించి , శారీరికంగా లోబర్చుకోని , బర్త ,పిల్లలకు దూరం చేసి , నా నుండి బంగారు ఆభరణాలు తీసుకోవటమే కాకుండా నా బంధువుల నుండి లక్ష రూపాయలు అప్పుగా తీసుకుని , నా దగ్గర గల లక్ష రూపాయలను కూడా చే బదులు గా తీసుకోవడమే కాకుండా నన్ను దూరం పెడుతున్నాడని ఆరోపించారు. నా పేరు పై ఉన్న భూమిని నా పేరు మీదే రిజిస్ట్రేషన్ చేయిస్తానని చెప్పి , ఈ విషయంలో కూడా డబ్బులు తీసుకొని మోసానికి పాల్పడ్డాడని తెలిపారు. శ్రీశైలం కు తీసుకెళ్లి , సగపంగా నరసింహారావు నన్ను వివాహం చేసుకున్నాడని , కొంతకాలం ఖమ్మంలో నాతో కాపురం చేశాడని పేర్కొన్నారు. ప్రస్తుతం నా భర్త నన్ను బహిష్కరించడంతో ఇల్లు వాకిలి లేక నేను ఒంటరిగా ఉంటున్నానని నన్ను వివాహం ఆడి, కొంతకాలం నాతో ఇప్పుకాపురం చేసిన నరసింహారావు ఇప్పుడు దూరం పెట్టడం చేస్తున్నాడని , ఈ విషయంలో నాకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నరసింహారావు సోదరి లలిత పువ్వాడ ఉదయ నగర్ మాజీ సర్పంచ్ కాగా ఆమె భర్త కాంపాటి రవి టిఆర్ఎస్ నాయకుడు కావడంతో నన్ను తీవ్రమైన బెదిరింపులకు పాల్పడు తూ ఎక్కడెక్కడ కనబడితే అక్కడ నేను హెచ్చరికలు జారీ చేస్తున్నారని ఆంగ్ల వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షురాలు ప్రమీల, కే .లక్ష్మి , ప్రధాన కార్యదర్శి విజయ ,సహాయ కార్యదర్శి బి .జ్యోతి ,అధికార ప్రతినిధి త్రివేణి , నాయకులు కృష్ణవేణి, కవిత, విజయ ,నాగేంద్ర , లలిత భాయి , సుశీల ,ఝాన్సీ ,సుభద్ర ,దేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించేంత వరకు సమ్మెను కొనసాగిస్తాం.

దైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి.మధు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే బ్రహ్మాచారి హీరాలాల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),మార్చ్ 17,జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించే వరకు నిరవధిక సమ్మెదావిధిగా కొనసాగుతుందని గిరిజన ఆశ్రమ పాఠశాల లు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర కార్యదర్శి బి మధు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే బ్రహ్మాచారి హీరాలాల్ స్పష్టం చేశారు. సోమవారం జీతాలు తగ్గించే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మెను వారు ప్రారంభించారు. ఐటీడీఏ కార్యాలయం ఎదుట సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం గత 25 సంవత్సరాలుగా వర్కర్ల జీతాలు పొందుతున్నారని ఇప్పుడు అర్థాంతరంగా జీవో నెంబర్ 64 తీసుకొచ్చి రైల్వే వర్కర్ల జీతాలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవటం డైలీ వేజ్ వర్కర్స్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్మికుల వేతనాలు ఒక పైసా తగ్గిన సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బిల్లులు ఎస్ టి ఓ కార్యాలయం లో తిరస్కరించడం తో డైలీ వర్కర్లు సమ్మెబాట పట్టారు సెక్షను ఐటిడిఎ అధికారులు జోక్యం చేసుకొని ఎస్ టి ఓ కార్యాలయం లో బిల్లులు పాస్ చేయించాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు తగ్గించడం చాలా అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కొలగాని బ్రహ్మాచారి మాట్లాడుతూ జీవో 64 అమలు చేస్తే డైలీ వేజ్ వర్కర్ల జీతం 26,220 నుండి 11700 తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. .ఎక్కడైనా ప్రభుత్వాలు జీతాలు పెంచాలి గాని జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ఉన్న జీతాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 64 రద్దు చేయాలని లేదంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించాలని చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం నుండి జిల్లా వ్యాప్తంగా అనేక ఆశ్రమం పాఠశాలలో హాస్టల్స్ లో సమ్మె ఉధృతంగా కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు డైలి వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులతో విడతలవారీగా చర్చలు జరుపుతున్నారని ఎస్ టి ఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాల బిల్లు పాస్ అయితేనే సమ్మె విరమిస్తామని స్పష్టం చేశామని తెలిపారు. సమస్యలు పరిష్కరించేంతవరకు ధర్నా కొనసాగుతూనే ఉంటుందని అవసరమైతే రాత్రి పూట సైతం ఇక్కడే నిద్రించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సమ్మెకు ఆదివాసి కొండరెడ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ వారి సంఘం తరపున సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు మంగమ్మ రాధ పద్మ సంతోష్ రామారావు సలీం కుమారి రాములమ్మ కాంతమ్మ కనపరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల లెవెల్ లైన్స్ క్లబ్ టాలెంట్ టెస్టులో సింగరేణి పాఠశాల విద్యార్థుల ప్రతిభ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 17, లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో తేదీ 28.2.2025 నాడు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం సత్య ప్రకాష్ మణుగూరు మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఆ టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయి లో సింగరేణి పాఠశాల పివి కాలనీ విద్యార్థి డి సాయినాథ్ ప్రథమ స్థానం మరియు ఎం భాను ప్రసాద్ ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సత్య ప్రకాష్, అడ్వైజర్ గాజుల రమేష్ బాటనిలెక్చరర్, సెక్రెటరీ మీరా హుస్సేన్ ఇంగ్లీష్ లెక్చరర్ సింగరేణి పాఠశాల కు విచ్చేసి విద్యార్థులను మోటివేట్ చేస్తూ రాబోయే పరీక్షలలో ప్రశ్నలకు జవాబులు ఎలా రాయాలి, ప్రజెంటేషన్ ఎలా ఉండాలి మరియు ఎంతసేపు చదవాలి అనే విషయాలపై చక్కటి అవగాహన కల్పించారు. మరియు విద్యార్థులను మోటివేట్ చేస్తూ భవిష్యత్తు లో తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని దానిలో చక్కగా రాణించాలని ఉన్నత స్థానాలకు ఎదగడానికి తగిన కృషి చేయాల ని సూచించారు. టాలెంట్ టెస్ట్ లో ప్రథమ మరియు ద్వితీయ స్థానాన్ని గెలుచుకున్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు మరియు టాలెంట్ లో పాల్గొన్న విద్యార్థులందరికీ ఎగ్జామినేషన్ ప్యాడ్స్ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఆర్ కళ్యాణి సీనియర్ ఉపాధ్యాయులు ఎం కృష్ణ బాబు మరియు బి. సరిత కె. రాజసింహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మధ్య గేట్ వద్ద ప్లై వోవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి..

సి కె న్యూస్ ప్రతినిధి:ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ తర్వాత ప్రజలకు ఓరిగిందేమి లేదు
నగరంలో ప్రధాన సమస్యలపై 29న నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడి విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ నవతెలంగాణ ఖమ్మం రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ తర్వాత ప్రజలకు ఓరిగిందేమి లేదని, 15 నెలల అధికారంలో పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఖమ్మం నగరంలో పలు ప్రధానమైన సమస్యలు పెండింగ్లో ఉన్నాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మంలోని సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గాంధీచౌక్, కమాన్బజార్ వీధులకు అనుసంధానంగా ఉన్న రైల్వే మొండిగేటును పూర్తిగా మూసివేశారని, ప్రభుత్వానికి మొండి గేటుపై ముందస్తు ఆలోచన లేదని ఆరోపించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులుండి జిల్లా కేంద్రానికి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని తక్షణం మిని ప్లైవోర్ను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లుగా పేదలకు రేషన్కార్డులు ఇవ్వలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ స్మార్టు రేషన్కార్డులు ప్రకటించి అమలు చేయలేదని ఆరోపించారు. ఖమ్మంలో అంతర్గత రహదారులు నిర్మాణం, ఇళ్ల స్థలాలు, ఆసరా పింఛన్లు పెంపు వంటి అనేక సమస్యలపై ఈనెల 29న ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఖమ్మంలో రాష్ట్ర మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వటం విడ్డూరంగా ఉందన్నారు. డిపో రోడ్డు, ఎన్ ఎస్ టి రోడ్డు, పీఎస్ఆర్ రోడ్డు తో పాటు నగరంలోని ఇరుకుగా ఉన్న పలు రోడ్లను వెడల్పు చేసి ట్రాఫిక్కు ఇబ్బందులేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరానికి బీజేపీ నాయకులు కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా దొంగల తిరుపతిరావు, ఎంఏ జబ్బార్, ఎస్కే మీరా సాహెబ్, ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు , భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థి.

అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 17, రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి. చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామ పంచాయతీ లో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 6వ తరగతి చదువుతున్న ఠాగూర్ మని చంద్ర ఈనెల 16 తేదీ ఉర్దూగర్, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఓపెన్ టైక్వాడూ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో సబ్ జూనియర్స్ అండర్ 12 ఇయర్స్ కాటా ఈవెంట్ విభాగం లో స్వర్ణం పతాకం సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఠాగూర్ మని చంద్ర ని అభినందించారు అంతే కాకుండా రాబోయే రోజుల్లో జాతీయ స్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తపరిచారు.

## మాందాపురం గ్రామంలో 17వ శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 17. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మాదాపురం గ్రామంలో శ్రీ పద్మావతి గోదాదేవి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఈ నెల 19వ తారీకు బ్రహ్మోత్సవాలు జరుగునని మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలియజేసినారు ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు మండల ప్రజలు హాజరై భగవంతుని ఆశీస్సులు తీసుకోవాలని కోరినారు. స్థానిక ఎమ్మెల్యే %శ్రీ% కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి నీ శాలువాతో సన్మానం చేసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## భరతనాట్యంలో ఉగాది బాల పురస్కారం అందుకున్న వడ్డే రామారావు మనవరాలు లిఖిత సాయిశ్రీ..

హైదరాబాదు రవీంద్ర భారతిలో అవార్డు అందజేత..






తల్లాడ మార్చి 17 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్
భరతనాట్యంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు, లీలావతి మనవరాలు చిన్నారి లిఖిత సాయిశ్రీ ఉత్తమ అవార్డు అందుకున్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ విశ్వవాసు నామ సంవత్సరం సందర్భంగా ఉగాది బాల పురస్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారి లిఖిత సాయి శ్రీ భరతనాట్యంలో అత్యంత ప్రతిభ కనబరిచి అవార్డును సొంతం చేసుకుంది. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా ఉగాది బాల పురస్కార్ అవార్డు అందుకున్నారు. చిన్నారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో భరతనాట్య గురువు కనతాల ఫణి, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ఎమ్మార్వో కు బిజేపి నాయకుల వినతి



తల్లాడ మార్చి 17 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ తల్లాడ:
సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో భాగంగా తల్లాడ బిజెపి మండల అధ్యక్షుడు చల్లనాగులు ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిశుభ్రత, దోమల నివారణ, వీధిలైట్లు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణం కొన్ని సమస్యలపై స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు. వినతి పత్రంలో విన్నవించిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు స్వచ్ఛ పాలన అందించాలని కోరారు. తల్లాడ మండల కేంద్రంలోని ఇటీవల నిర్మించిన మరుగుదొడ్లు అందుబాటులో లేవని ప్రభుత్వ చేరడానికి వచ్చే మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని మహిళా సమస్యల దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగీతం సాయిచంద్, చౌడా నాగేశ్వరరావు, వాడవల్లి నాగేశ్వరరావు, బెల్లంకొండ రవితేజ తదితరులు పాల్గొన్నారు

## వీ.వీ.అనిల్ కుమార్ జ్ఞాపకార్ధం వృద్ధులకు నిరుపేదలకు అన్నదానం బిస్కెట్లు డ్రింక్స్ పంపిణీ



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 17 : విశాఖపట్నం,కే ఆర్ ఎం కోలనీ నివాసస్తులు, వీ.వీ.వెంకటరమణ ముద్దుబిడ్డ,చిరంజీవి, మా ఆశాకిరణం, స్వర్గీయ వీ.వీ.అనిల్ కుమార్ జ్ఞాపకార్ధం,వృద్దులకు,నిరుపేదలకు అన్నదానం, బిస్కెట్లు,డ్రింక్స్, పంపిణీ. సమాజ సేవకుడు. పంపాన ఆనంద్, ఆద్వర్యంలో,విశాఖపట్నం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రాయుల వసతి నందు నిరుపేదలకు,వృద్ధులకు, అనాధలకు అన్నసమర్పణ, అందజేయడంమైనది. ఈ కార్యక్రమం లో వారి తండ్రి వీ.వీ,వెంకట రమణ ,తల్లి దుర్గా ,సోదరి హరితా , మరియు, అల్లూ లక్ష్మి .సత్యవతి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్,సమాజ సేవకుడు, పంపానా ఆనంద్ , సొసైటీ, నిర్వాహకులు మురళి పాల్గొన్నారు.

# 64 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేసిన భద్రాచలం పోలీసులు





- భద్రాచలంలో చైన్ స్నాచింగ్ నిందితులు అరెస్ట్.
- 2,35,000/- ల విలువ గల బంగారు రికవరీ చేసిన భద్రాచలం ఎస్ హెచ్ ఓ.
- భద్రాచలం ఏ ఎస్ పి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 17, భద్రాచలంలోని ఇందిరా మార్కెట్ ఏరియాలో ఉన్న ప్రసాద్ కిరాణం షాప్ లో ఉన్న ఒక మహిళా మెడలో నుండి బంగారు నాను త్రాడు మరియు నల్లపూసల గొలుసు (కొంచం తెగి ఉన్నది) ను దొంగతనం చేయగా, వారిని పట్టుకొనుటకు గాను భద్రాచలం ఏఎస్పీ ఆదేశాల మేరకు భద్రాచలం ఇన్స్పెక్టర్ అయిన రమేష్ ని మరియు భద్రాచలం సబ్ ఇన్స్పెక్టర్ అయిన రామకృష్ణ ని రెండు బృందాలుగా ఏర్పాటు చేసి వారిని పట్టుకొనుటకు పంపించగా. అట్టి రెండు బృందాలకు సీ డీ ఆర్ సెక్షన్ లో ఉన్న నవీన్ అను అతను వారికి సహాయం చేయగా. భద్రాచలం ఏఎస్పీ ఆదేశాల మేరకు, భద్రాచలం పట్టణ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లో సోమవారం మధ్యాహ్నం సమయంలో భద్రాచలం పట్టణ ఎస్ ఐ, బి. రామకృష్ణ పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటుగా భద్రాచలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా భద్రాచలం రోడ్ వైపు నుండి సారపాక వైపుగా వస్తున్న ఒక మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు వస్తుండగా వారిని పోలీస్ వారు ఆపే ప్రయత్నం చేయగా, వారు అట్టి మోటార్ సైకిల్ ను ఆపకుండా పారిపోవుటకు ప్రయత్నించే క్రమంలో పోలీస్ వారు కొంత దూరం వెంబడించి వారిద్దరినీ పట్టుకొని వారి వివరములు అడిగి తెలుసుకోగా వారి పేర్లు: ఏ-1), ఏ-3), అను వీరిద్దరూ మరియు ఏ-2 అను అతనితో కలిసి గతంలో దొంగతనం చేసిన విషయాన్ని ఒప్పుకున్నారు. గతంలో ఇట్టి కేసులో ఏ-2 ను తేదీ 11.03.2025న అరెస్ట్ చేశారు. తరువాత వీరిద్దరి నుండి సోమవారం ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా ద్వారా రూ: 2,35,000/- ల విలువ గల ఒక బంగారు నాను త్రాడు (64 గ్రాములు) మరియు ఒక నల్లపూసల గొలుసు (30 గ్రాములు) (కొంచం తెగి ఉన్నది) లను మరియు దొంగాతనానికి ఉపయోగించిన ఒక మోటార్ సైకిల్, ఒక మొబైల్ ఫోన్ లను వారి వద్ద నుండి స్వాధీన పరుచుకుని సీజ్ చేసి, పట్టుబడిన ఇద్దరు మగ వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం జైలుకు పంపబడును. ఈ సందర్భంగా సదరు ముద్దాయిలను పట్టుకొనుటకు చాకచక్యంగా వ్యవహరించిన ఇన్స్పెక్టర్ బి. రమేష్ మరియు వారి సిబ్బంది అయిన ఎస్.ఐ, బి. రామకృష్ణ, కానిస్టేబుల్స్ సిహెచ్. రామారావు, డి. లక్ష్మణ్, బి. సతీష్, హెూం గార్డ్ పీ. తిరుపతి లను ఏ ఎస్ పి, భద్రాచలం అభినందించారు.

# జి ఓ నెం 64 ను వెంటనే రద్దు చేయాలి

ఆశ్రమ పాఠశాల డైలీ వైజ్ కాంట్రాక్టు వర్కర్ల డిమాండ్

సి కె న్యూస్ ప్రతినిధి:గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్లో పనిచేస్తున్న డైలీవేజ్, కాంటినెంట్, పార్ట్ టైం వర్కర్లకు గత 30 సంవత్సరాలకు పైగా జిల్లాకలెక్టర్ గెజిట్ ప్రాకారం వేతనాలు చెల్లిస్తున్నారు. కాని ఇప్పుడు 2021 జూన్ 15వ తేదీన బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ నెం.64 ప్రకారం వేతనాలు చెల్లించాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. దీని ఫలితంగా వేతనాలు బాగా తగ్గుతున్నాయి. కావునా జి.ఒ 64 అమలును నిలిపివేయాలని, ఇప్పుడు చెల్లిస్తున్న విధంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్క్యులర్ (గెజిట్) ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని కోరుతున్నామన్నారు
జీఓ నెం.64తో భారీగా తగ్గిపోతున్న వేతనాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయటం వలన గిరిజన కార్మికుల వేతనాలు నెలకు రూ? 4 వేల నుండి 12 వేలవరకు తగ్గుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పుడు నెలకు రూ.26,000/-ల వేతనం పొందుతున్న డైలీవేజ్ పర్కర్ జీవో నెం.64 అమలుచేస్తే జీతం నెలకు రూ.11,700/-లకు తగ్గిపోతుంది. అంటే ఒక్క నెలకు రూ.14,310/-లు నష్టపోతాడు. మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ నెలకు రూ.5,270/-లు, నాన్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న వర్కర్ నెలకు రూ.4,530/-లు జీతాన్ని నష్టపోతాడు. అన్ని జిల్లాలలో జిల్లాకలెక్టర్ గెజిట్లు జి.ఒ 64 కన్నా ఎక్కువగా వున్నాయి. జీఓ నెం.64 ప్రకారం వేతనాలు చెల్లిస్తే అన్ని జిల్లాల్లో వేతనాలు తగ్గుతాయి.
ఖమ్మం జిల్లాలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం చెల్లిస్తున్న జీతాల బిల్లును ట్రెజరీ అధికారులు నిలిపివేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ జీఓ నెం.64 అమలుపై వివరణ ఇవ్వవలసిందిగా తేది: 18-01-2025న గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ కి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లాలో డి.డి ఇప్పటికే వేతనాలను తగ్గించి రోజుకు రూ.390/-ల ప్రకారం చెల్లిస్తున్నారు.కావునా తమరు జోక్యం చేసుకొని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్సు




జి.ఒ 64 అమలు నిలిపివేసి పాత పద్ధతిలోనే జిల్లాకలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. లేనియడల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని ఈనోటీస్ ద్వారా తెలియ జేస్తున్నాము అన్నారు
ఈ కార్యక్రమంలో పి కృష్ణ (డైలీ వేజ్ వర్కర్,) పి రాధ ( డైలీ వేజ్ వర్కర్), బి మాత్రు (డైలీ వేజ్), బి సారంగి ( డైలీ వేజ్), కె పద్మ (డెలేవేజ్), బి నంద్య ( డైలీ వేజ్) కె గురవమ్మ ( డైలీ వేజ్)

# జర్నలిస్టులకు రేషన్ కార్డులు అందించాలి..



సి కె న్యూస్ ప్రతినిధి:తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆద్వర్యంలో రేషన్ కార్డులు లేని జర్నలిస్టులకు రేషన్ కార్డులు అందించేందుకు టీడబ్ల్యూజేఎఫ్ సోమవారం శ్రీకారం చుట్టింది.. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఐడిఓసి భవనంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.
వార్తల సేకరణ అంశంలో విధులలో బిజీగా ఉంటూ తమ కుటుంబాన్ని, కుటుంబ సభ్యులను కూడా పట్టించు కోకుండా వార్త సేకరనే లక్ష్యంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు రేషన్ కార్డులు లేకపోవడంతో టీ డబ్ల్యూజేఎఫ్ ద్రుష్టి సారించి స్పెషల్ డ్రైవ్ చేపట్టింది.. మరి కొంతమంది జర్నలిస్టులకు వాళ్ళ కుటుంబ సభ్యుల పేర్లు చిన్న పిల్లల పేర్లు నమోదులో అంశంలో కూడా రేషన్ కార్డులో నమోదు కాకపోవడంతో ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న టి డబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో రేషన్ కార్డ్ స్పెషల్ డ్రైవ్ చేపట్టింది.. ఈసందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ నేతలు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కు వినతిపత్రం ద్వారా అంశాన్ని తెలియపరిచారు..
రేషన్ కార్డు లేని జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యతగా కొత్త రేషన్ కార్డుల కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టి తక్షణమే ఇచ్చేలా చూడాలని వినతిలో కోరింది.. అనేకమంది జర్నలిస్టులు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కావడంతో వారి ఆర్థిక స్థితిగతులు ఏమాత్రం ఆశాజనకంగా లేవని, . ఏ పథకానికైనా రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకుంటున్నారని, జర్నలిస్టుల దీనావస్థలను దృష్టిలో పెట్టుకొని వారికి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాల్సిందిగా ఫెడరేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు.. అర్హత కలిగిన జర్నలిస్టుల సంక్షేమం కోసం టీ డబ్ల్యూ జేఎఫ్ అహర్నిశలు కృషి చేస్తుందని నేతలు అన్నారు.. స్పందించిన ఆధనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి డి.ఎస్.ఓ అధికారిని పిలిచి జర్నలిస్టులకు రేషన్ కార్డుల అంశంపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, కూరకుల గోపి, యోగినాటి మాధవ్, మానుకొండ రవికిరణ్, అయ్యప్ప, యాకేష్, కేవి, ఎస్,కే జానిపాషా, సాగర్, సుభాన్, మూర్తి, ఉపేందర్, శ్రీనివాస్, దేవేందర్, బిక్షం, ప్రభాకర్, కంభంపాటి శ్రీనివాసరావు, మధుసూదన్, కెమెరమెన్లు యాకుబ్ పాష, ఫయాజ్, అర్షద్, గణేష్, మహిళ రిపోర్టర్లు మధు శ్రీ, మౌనిక, టౌన్ రిపోర్టర్ రవి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# పదవ పరీక్షల లో ఉత్తర్ణిత సాధించిన విద్యార్థితులకు సహకరిస్తా, సంఘ సేవకులు పరంజ్యోతి







మార్చ్ 17 ( సీ కే న్యూస్) చేగుంట : మెదక్ జిల్లా చేగుంట మండల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట మరియు
దీప్తి విద్యాలయాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సంఘ సేవకులు అయిత పరంజ్యోతి గారు పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చేగుంట ఎంఈఓ నీరజ మాట్లాడుతూ అయిత పరంజ్యోతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటకు గతంలో కోతుల బెడదను నివారించడానికి జాలిని, వాలీబాల్ కిట్ ను కూడా అందించడం జరిగిందని, జాతీయ పండాలకు బహుమతులు కూడా అందజేయడం జరిగిందని,ఇదే సహకారాన్ని భవిష్యత్తులో కూడా మా పాఠశాల కు అందించాలని వారు కొరారు, అయిత పరమజ్యోతి గారు మాట్లాడుతూ, పదో తరగతి అనేది విద్యార్థులకు ఒక మైలురాయి వంటిదని, అందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించాలని, పదో తరగతి బోర్డు పరీక్షలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు 5,000 బహుమతిగా అందించడంతో పాటు, శాలువాతో సన్మానం చేస్తానని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో మచ్చ నర్సింలు, సొసైటీ డైరెక్టర్ రఘురాములు, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుర్మ లక్ష్మి, కట్ట జనార్దన్ గౌడ్,హమాలీ సంగం సభ్యులు, ఉపాధ్యాయులు రఘుపతి,రాజేశ్వర్,సుధాకర్ రెడ్డి, చల లక్ష్మణ్ వెంకటేష్ మనోహరరావు సురేందర్, శారద, రాధా, రమా, రమాదేవి, రేఖ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో 'ఆశా' సమస్యలపై ధర్నా




● అంగన్వాడి సమస్యలపై సిడిపిఓ కు వినతి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 17,బూర్గంపాడు మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలపై సోమవారం బూర్గంపాడు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ముజాహిద్ కు వినతి పత్రాన్ని సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. అదేవిధంగా అంగన్వాడి వర్కర్స్ తో కలిసి సిఐటియు ఆధ్వ ర్యంలో సిడిపిఓ రేవతికి సమస్యలతో కూడిన వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటి యు మండల కన్వీనర్ పాండవుల రామనాథం మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే 50 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ అయితే ఐదు లక్షలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఆశాల జీతంలో సగం పింఛన్ గా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా 18 వ తేదిన జరిగే అంగన్వాడీ వర్కర్స్ ధర్నాను, కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. అంగన్వాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ నాయకులు రాయల వెంకటేశ్వర్లు సిపిఐ నాయకులు పేరాల శ్రీనివాస రావు, బిఆర్ఎస్ నాయకులు కొనకంచి శ్రీనివా సులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి వర్కర్స్ అనసూర్య,జ్యోతి లీల, దేవామణి,ఆశా వర్కర్లు ఎం. బుచ్చమ్మ, ఈతా రా దేవి, పి చిట్టెమ్మ, వీకలావతి, ఎం.నాగమణి, బాయమ్మ, కృష్ణవేణి,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# వెంచర్లో మొదలైన అక్రమ కట్టడాలు...





● అనుమతులు లేని వెంచర్లు కొంటె తప్పవు తిప్పలు..
● రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరు అనుమతులు మాత్రం నిల్...
● అనుమతులతో మాకేంటి అంటూ రెచ్చిపోతున్న రియల్ మాఫియా....
● అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఊపందుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం....
● ఆకర్షణీయమైన బ్రోచర్లు చూస్తే అంత శూన్యమే...

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మార్చ్ 17,చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండ గ్రామ పంచాయతీలో అక్రమ వెంచర్లు వేసి అమాయకుల జేబులు కాళీ చేస్తున్నారు. చుంచుపల్లి మండలంలో అనేక అక్రమ వెంచర్లు అక్రమ నిర్మాణాలు ఊపొందుకున్నాయి అనుమతులతో మాకేంటి మాకు నచ్చింది మేము చేసుకుంటాం అన్న రీతిలో చెలరేగిపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు. ఇంతతంగం జరుగుతున్న అధికారులకు తెలవకుండా ఉంటుందా అని సందేహం వెలవెత్తుతున్న ప్రజలు. వ్యవసాయ భూములలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పంట పొలాలను చదివి చసి ప్లాట్లుగా మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. చుంచుపల్లి తండా గ్రామ పంచాయతీ పరిధిలో గతంలో ఐటిఐ భవన నిర్మాణం జరిగింది. దానికి సంబంధించి నా ప్రభుత్వ స్థలాన్ని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని ఆరోపణలు ఉన్నాయి. గిరిజన ప్రాంతంలో కొనుగోలు చేసిన వారే అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి అందరూ గమనిస్తూనే ఉన్నారు అయినాప్పటికీ గిరిజనులే రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగిస్తూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. చుంచుపల్లి మండలంలో ఎక్కడ చూసినా భూతగాదాలతో నిత్యము పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరుగుతూనే ఉంటారు దానికి కారణం ఇటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు. ఎవరికి నచ్చిన తీరుగా వాళ్ల ప్లాట్లుగా చేసి అమ్ముకుంటారు. తర్వాత కొన్నవాళ్లు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఎన్నో ఈ మండలంలో జరుగుతున్నాయి. అమాయక ప్రజలను మోసం చేస్తూ అనుమతులు లేని వెంచర్లు వేస్తున్న వ్యాపారస్తులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు. ఫ్లాట్లు కొనడానికి ఎన్నో మాయమాటలు చెప్పి అమాయకులకు అమ్మిన తర్వాత కొన్నవారికి పట్టపగలే చుక్కలు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు ఈ అక్రమ వెంచర్లను వేసే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఆశా వర్కర్ ల సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ధర్నా

● మార్చి 19న చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి




సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 17,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ లో భాగమైన 18000 ఫిక్స్ వేతనం ఇవ్వాలని రాష్ట్ర బడ్జెట్లో ఆశ రంగానికి నిధులు పెంచాలని ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆషాలను ప్రమోషన్ కల్పించాలని డిసెంబర్ 10న శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆదివారం పండగలకు సెలవుల ఉత్తర్వులు జారీ చేయాలని ఏఎన్సీ , పీఎన్సీ తదితర టార్గెట్లు రద్దు చేయాలని ,50లక్షల ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు పారితోషికంలో సగం పెన్షన్ ఇవ్వాలని గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ఆశాలకు పూనం క్లాత్ తో కూడిన యూనిఫామ్ ఇవ్వాలని 2021 జూలై నుండి ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ చెల్లించాలని 2022 ,23, 24 సంవత్సరాల లెప్టసీ సర్వే పెండింగ్ అలవెన్సులు చెల్లించాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశాలకు రెస్ట్ ఏర్పాటు చేయాలని ఆశాల పని భారం తగ్గించాలని పనులు చేయించకూడదని ఆశలకు డ్యూటీలు వేసే సందర్భంలో వెహికల్ తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానికతహసిల్దార్కిసమర్పించారు.అనంతరం సులానగర్ పీహెచ్సీ డాక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు మండల కన్వీనర్ భూక్య మజహరి, హైమా వతి లుపాల్గొని మాట్లాడుతూ మార్చి 19 న కలెక్టరేట్ ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగతాయారు, జి .లక్ష్మి ,సారమ్మ ,రమ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి




● సిఐటియు ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఆఫీసు ముందు నిరసన దీక్ష,
● 18న కలెక్టరేట్ ముందు జరిగే దీక్షను జయప్రదం చేయండి సి ఐ టి యు

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 17,టేకులపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో టేకులపల్లి ప్రాజెక్టు వద్ద నిరసన దీక్ష ను,అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి ప్రారంభించారు .ఈ సందర్భంగా పీ సారమ్మ అధ్యక్షతన జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకం మొబైల్ అంగన్వాడి సెంటర్స్ ను రద్దు చేయాలని కేంద్రం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయకూడదని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు కోర్టు తీర్పులప్రకారం గ్రాట్యూటీ, పీ ఎఫ్ వర్తింపు పర్మనెంట్ చేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 18000 వేతనం పిఎఫ్ సౌకర్యం కల్పించాలని మినీ టీచర్స్కు పది నెలల బకాయిలు వేతనాలు చెల్లించాలని వారికి హెల్పర్స్ను నియమించాలని మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ కొత్త జీవో ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా రిటైర్ అయిన వారికి ఆసరా పెన్షన్ అమలు చేయాలని కోరుతూ నేడు రేపు నిరసన దీక్షకు యూనియన్ రాష్ట్ర కమిటీ పిలిపించిందని అందులో భాగంగా సోమవారం టేకులపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు నిరసన దీక్ష, మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమాన్ని జరపతలిపెట్టామని రేపటి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో టేకులపల్లి ప్రాజెక్టు కార్యదర్శి కే .శకుంతల, పి. రాజేశ్వరి, ఈ .అనసూర్య ,పూలమ్మ, కె. భద్రమ్మ ,కడుదుల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



సీ కే న్యూస్ మార్చి 17) మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని తంపులూరు గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మొదటి రోజు లక్ష పుష్ప బిల్వార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది రెండవ రోజు సోమవారం స్వామి వార్ల ఉత్సవ విగ్రహాల కళ్యాణ మహోత్సవం వేదమంత్రాలు మధ్య మంగళ వాయిద్యాలతో చాలా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆందోల్ మాజీ ఎమ్మెల్యే కాంతి కిరణ్ మరియు మఠం బిక్షపతి, జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంగయ్య ఆలయ పూజారి, మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప, డిసిసి చైర్మన్ యశ్వంత్ రెడ్డి, పార్టీ నాయకులు సిద్దయ్య, గోవింద్ చారి, చింత రవి గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ఈ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయడం జరిగింది. వీళ్ళందరికీ ఆలయ కమిటీ తరపునప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# "భుజం మీద భూమి" పుస్తకావిష్కణ...



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం

ప్రముఖకవి,వాగ్గేయకారుడు,కన్నెగంటి వెంకటయ్య చే కవితా సంపుటి "భుజం మీద భూమి" పుస్తకాన్ని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సోమశేఖర్ శర్మచే, న్యూవిజన్ కాలేజ్ లో ఆవిష్కరించుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులు జాషువా సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు మువ్వ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ సాహిత్యం విమర్శకులు గా గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ. కన్నెగంటి "భుజం మీద భూమి" పుస్తకం లోని అంశాలు, హృదయంలో దాగి ఉన్న భావాన్ని సాహిత్యాన్ని చాలా చక్కగా అర్థవంతంగా సభికులకు అర్థమయ్యే విధంగా ,కవిలో దాగి ఉన్న దళిత సాహిత్యాన్ని, వామపక్ష భావజాలాన్ని సాహిత్య స్వరూపాన్ని కళ్లకు కట్టే విధంగా ఆద్యాంతం సభికులకు ఆనందింపజేసే విధంగా పాటల ద్వారా మాటల ద్వారా రంజింపజేశారు.

అదేవిధంగా కవి ఐనాల సైదులు "భుజం మీద భూమి" పుస్తకాన్ని సూక్ష్మంగా కవిలో దాగి ఉన్న సాహిత్యాన్ని నేటితరం యువతీ యువకులకు సాహిత్య ప్రేమికులకు అర్థం పట్టే విధంగా చాలా చక్కగా వివరించడం జరిగింది.

ఈ పుస్తకాన్ని కన్నెగంటి వెంకటయ్య జన్మస్థలం అయినా లాలాపురం ప్రముఖ %జూవీ% జిల్లా నాయకులు శ్రీ సంక్రాతి మధుసూదన్ రావు కి అంకితం ఇవ్వడం జరిగింది.

ఈ పుస్తకాన్ని వారి కుమారుడు సంక్రాంతి రవికుమార్ గారికి అందజేయడం జరిగింది.

సభాధ్యక్షులు శ్రీ మువ్వ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు గాయకుడిగా గేయ రచయితగా కవిగా ఉన్న కన్నెగంటి నేటి నుండి బుక్కు రూపంలో బుక్ అయిపోయాడు అని చమత్కరించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో లాలాపురం గ్రామం నుండి తన చిన్ననాటి స్నేహితులు హాజరవడం జరిగింది.

అదేవిధంగా గాయకుడు కవి వాగ్గేయకారుడు గజల్స్ రచయిత అయిన కన్నెగంటి వెంకటయ్య గారు మాట్లాడుతూ నేను చదువుకునే రోజులలో ప్రధానంగా బువ్వ కొరకు నేను స్కూల్ కి వెళ్లడం జరిగింది. ఇక్కడ నుండి నా ప్రయాణం ఉస్మానియా యూనివర్సిటీ వరకు వెళ్లి నేడు అప్పల నరసింహా పురం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్ననంటే దానికి కారణం నా తల్లిదండ్రులు. వారు నా చదువు విషయంలో ఎన్నో త్యాగాలు చేయడం జరిగింది. అందులో నా తమ్ముడు శ్రీను సగభాగమై అటు కుటుంబానికి ఇటు నాకు కొండంత అండై నా ఎదుగుదలకు వారు తోడ్పాటు అందించడం జరిగింది .అదేవిధంగా నా అర్ధాంగి అరుణ కుమారి అటు కుటుంబాన్ని పిల్లల్ని నన్ను నా సాహిత్యంలో సగభాగమైంది. నేను చదువుకునే సమయంలో మా ఊరిలో అదేవిధంగా సమాజంలో ఉన్న కుల వివక్ష నన్ను కృంగదీసింది. అయినప్పటికీ చదివే అన్నిటికీ పరిష్కారం మార్గంగా భావించి నా స్నేహితులు (లాలాపురం)సహకారంతోనే నేను ముందడుగు వేస్తూ ...ఆ మార్గంలో ఆ రోజుల్లో సమాజాన్ని పట్టిపీడిస్తున్న సారా వలన అనేకమంది జీవితాలు నా కళ్ళముందే కనుమరిగాయి .ఆ సందర్భంలో నేను రాసిన "ఆక్కో సారాయి చుక్క" పాటతో నేను ఈ ప్రపంచానికి పరిచయం అవ్వడం జరిగింది. అక్కడ నుండి నా ప్రయాణం సినారె రాసిన గజల్స్ ద్వారా నేను పనిచేసిన అశ్వరావుపేట మరియు ముదిగొండ చెరువు మాదారం జిల్లా పరిషత్ హై స్కూల్ లలో సాహిత్య%శీ% మీద ప్రేమతో పిల్లలచే అనేక రచనలు వారిచేత వ్రాయించడం జరిగింది. వారు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో అనేక బహుమతులు పొందడం జరిగింది.. వారిని సాహిత్యంలో నాకంటే ఎక్కువగా తయారు చేయడంలో నేను కృత నిశ్చయైనాను. నన్ను సన్మార్గంలో నడిపించిన సంక్రాంతి మధుసూదన్ రావు గారికి అంకితం ఇవ్వడం నాకు చాలా గర్వంగా ఉంది. అని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి తెలంగాణ గవర్నమెంట్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి లాలాపురం సిపిఎం పార్టీ నాయకులు చింత నిప్పు చలపతిరావు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ఖమ్మం జిల్లా తెలుగు సాహిత్యతెలుగు రచయితలు కొమ్మవరపు, గద్దపాటి శ్రీనివాసరావు ,శేషగిరి పోత గాని ,దేవయ్య,సునంద,అరుణకుమారి,కొండ్రుబ్రహ్మం, మరియు సంక్రాంతి చంద్రశేఖర్ ,రవికుమార్ ఉత్తంకుమార్ ,రమేష్ ,మాజీ సర్పంచి సంక్రాంతి చంద్రశేఖర్ చింత నిప్పు కృష్ణారావు , రామారావు, జానీ, పాషా దామోదర్ గట్టి గుండె వెంకయ్య

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# ఆర్థిక మాంద్యం దిశగా ప్రపంచం...

## 2022 తర్వాత అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు

అమెరికాలో అసలేం జరుగుతోంది..? డొనాల్డ్ ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదివి చేపట్టిన తర్వాత ప్రపంచంలో పరిస్థితులన్నీ అల్లకల్లోలంగా మారాయి. ఇప్పుడు ఏకంగా అమెరికా ఆర్థిక వ్యవస్థే అతలాకుతలం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ట్రంప్ దెబ్బకు ఇది వరకు ఎన్నడూ లేని విధంగా తాజాగా అమెరికన్ స్టాక్ మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే, అమెరికాలో మళ్లీ మాంద్యం రాబోతోందా అనే డౌట్లు వస్తున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యింది. ఇటీవల ఎప్పుడూ లేనంతగా భారీ పతనాన్ని చవి చూసింది. అధిక అమ్మకాల ఒత్తిడితో అమెరికన్ మార్కెట్ టెన్షన్ పెంచింది. నాస్‌డాక్, ఎస్ అండ్ పీ దారుణంగా పడిపోగా? ఏకంగా నాలుగు ట్రిలియన్ డాలర్లు? అంటే, రూ.349 లక్షల కోట్ల మేరకు తుడిచిపెట్టుకుపోయింది. ఫ్రాన్స్, యూకే వంటి కొన్ని దేశాల జీడిపి కంటే ఇది ఎక్కువ మొత్తం. ఈ పరిణామంతో అగ్రరాజ్యంలో ఆర్థికమాంద్యం నెలకొందనే వాదనలు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, దీనింతటికీ కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న వాణిజ్య విధానాలే అని అభిప్రాయం ఉంది. మెక్సికో, కెనడా, చైనాలపై భారీగా సుంకాలు విధించడం వంటి చర్యలు స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోవడానికి దారి తీశాయని అంటున్నారు. భారత్ సహా వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్ యుద్ధం తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ట్రేడ్ వార్ మొదలవ్వగా? ఆర్థిక మాంద్యం ఏర్పడిందనే ఆందోళనలు ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఫలితంగా భారీగా అమ్మకాలు కొనసాగాయి. ప్రధానంగా టెక్నాలజీ సెగ్మెంట్‌కు చెందిన షేర్లను ఇన్వెస్టర్లు అమ్ముకున్నారు. 2022 తర్వాత ఈ సెగ్మెంట్‌లో అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు ఇదే. ఈక్విటీలు మాత్రమే కాకుండా? కార్పొరేట్ బాండ్స్, క్రిప్టోకరెన్సీ సహా ఇతర రంగాల్లో కూడా భారీ అమ్మకాల రోజంతా కొనసాగాయి.ఇక, భారత్ సహా కెనడా, మెక్సికో, చైనా వంటి అనేక దేశాలపై డొనాల్డ్ ట్రంప్ కొత్తగా టారిఫ్‌ను ప్రకటించడం మార్కెట్‌లో అనిశ్చితికి దారి తీసినట్టయింది. ఎస్ అండ్ పీ 2.7, నాస్‌డాక్ నాలుగు శాతం మేర క్షీణించింది. గత ఏడాది డిసెంబర్‌లో గరిష్ట స్థాయిలో అమెరికా షేర్ మార్కెట్ పతనం కాగా.. ఈ నాలుగు నెలల్లో దాన్ని మించిన స్థాయిలో పడిపోవడం చర్చనీయాంశమైంది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 890 పాయింట్లు పతనమైంది 41,911.71 వద్ద దాని ట్రేడింగ్ ముగిసింది. ఎస్ అండ్ పీ 155.64 పాయింట్లను నష్టపోయి.. 5,614.56 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇదే అతిపెద్ద పతనం. ఈ క్రమంలో? నాస్‌డాక్ 727.90 పాయింట్ల మేర నష్టపోయింది. 17,468.32 వద్ద ట్రేడింగ్ ముగిసింది. ఇక, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా షేర్లు కూడా 15 శాతానికి పైగా పడిపోయాయి. డిసెంబర్ 17 నుండి ఈ సంస్థ షేర్ వాల్యూ 50 శాతం ఆవిరయ్యింది. 2020 సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద ఇంట్రాడే పతనం ఇదే. దీనితో, ఆర్థిక మాంద్యం భయంతో అమెరికా ట్రెజరీ దిగుమతులు భారీగా పడిపోయాయి. టాప్ టెక్ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా, మెటా, ఆల్ఫాబెట్ తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొగా వాటి షేర్ల ధరలు 4% నుండి 11% మధ్య పడిపోయాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్ షేర్లు కూడా కుదేలయ్యాయి.అమెరికా మార్కెట్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపించింది. ట్రంప్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల తర్వాత పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గింది. దీనితో అమెరికా ప్రభుత్వ బాండ్లకు డిమాండ్ తగ్గింది. సాధారణంగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు అంచనాలతో పాటు కదిలే 2 సంవత్సరాల నోట్ దిగుబడి 10.4 బేసిస్ పాయింట్లు తగ్గి 3.898 శాతానికి చేరుకుంది. ఇది మార్చి 7న ఆలస్యంగా 4.002 శాతం నుండి, సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద రోజువారీ తగ్గుదలకు దారి తీసింది. బెంచ్‌మార్క్ యూఎస్ 10-సంవత్సరాల నోట్ల దిగుబడి 9.3 బేసిస్ పాయింట్లు తగ్గి 4.225 శాతానికి చేరుకోగా? 30-సంవత్సరాల బాండ్ దిగుబడి 6.9 బేసిస్ పాయింట్లు తగ్గి 4.548 శాతానికి చేరుకుంది. ఇక, ట్రంప్ ప్రకటించిన టారీఫ్‌లలో అనిశ్చితి ఒపెక్ + ఉత్పత్తిదారుల నుండి పెరుగుతున్న ఉత్పత్తితో పాటు పెట్టుబడిదారులను టెన్షన్ పెట్టగా? చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే, ఇరానియన్ చమురు ఎగుమతులపై ఆంక్షలు నష్టాలను పరిమితం చేశాయి. అలాగే, గత వారం చివర్లో అమెరికా ద్రవ్యోల్బణ డేటాపై ఆధారపడి? భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా బంగారం ధరలు కూడా పడిపోయాయి. చివరికి, క్రిప్టోకరెన్సీ కూడా నవంబర్ తర్వాత కనిష్ట స్థాయిని తాకింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్? మాంద్యాన్ని ఎదుర్కోవడం కోసం చాలా ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. నాలుగు దశాబ్దాలలో అత్యంత తీవ్రమైన ద్రవ్యోల్బణాన్ని తగ్గించి, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి మునిగిపోకుండా కాపాడారు. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికల ప్రకారం? దేశం ఇంకా మాంద్యం ప్రమాదం నుండి బయటపడలేదని హెచ్చరించాయి. నిజానికి, 2006లో హౌసింగ్ మార్కెట్ పతనం వంటి ఆర్థిక అసమతుల్యతల నుండి? 2020లో ప్రపంచ వ్యాపారాన్ని తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి వంటి ఆర్థిక షాక్ వరకు మాంద్యాలు అనేక విధాలుగా మొదలౌతాయి. అయితే, ఇప్పుడు అమెరికా ఎదుర్కుంటున్న మాంద్యం ఇంతకు మించింది. అనేక వ్యాపారాలు, వినియోగదారులు ఎదుర్కొంటున్న కఠినమైన ఆర్థిక పరిస్థితుల నుండి ఈ మాంద్యం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. గతేడాది ఫెడ్ వడ్డీ రేట్లను 23 సంవత్సరాల్లో అత్యధిక స్థాయికి పెంచడం ద్వారా? ఆస్తిని కొనుగోలు చేయడానికి రుణాలు కోరుకునే వాళ్లకి, లేదంటే, క్రెడిట్ కార్డ్ రుణాన్ని ఉన్న అమెరికన్లను మరింతగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇక, ఇటీవలి మార్కెట్ పతనం ఆర్థిక వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసింది. దీనితో కంపెనీలు ఉద్యోగాలను తగ్గించడం, కొత్త నియామకాలను నిలిపివేయడం వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో వినియోగదారులు డబ్బు ఖర్చు చేయడానికి వెనుకాడే పరిస్థితి వస్తోంది. ఇదే మాంద్యాన్ని మరింత పెంచే అవకాశం ఉంది. ట్రంప్ మాత్రం దాని దిశగా ఎలాంటి కామెంట్లు చేయట్లేదు. పైగా, 2025లో ఆర్థిక మాంద్యం వస్తుందా అని ట్రంప్‌ను అడిగితే మండిపడుతున్నారు. 'ఇలాంటి విషయాలను అంచనా వేయడం అసహ్యం అనీ? ఇది పరివర్తన కాలం గనుక? యునైటెడ్ స్టేట్స్‌కు డబ్బును తిరిగి తీసుకొచ్చే క్రమంలో? కాస్త సమయం పడుతుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, అమెరికా ఆర్థిక వ్యవస్థ పటిష్టమైన స్థితిలో ఉందని, కానీ రుణ వ్యయాలను తగ్గించుకునేందుకు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ అన్నారు. మరోవైపు, మార్కెట్లు పతనం అవుతున్నా ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని వైట్ హౌస్ అధికార వర్గాలు చెబుతున్నాయి. మాంద్యం భయాలు అవసరం లేదనీ? ట్రంప్ వేస్తున్న సుంకాల విషయంలో కూడా అస్పష్టత త్వరలో తొలగిపోతుందని అంటున్నారు. ఈ పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.పరిస్థితుల్లో ఇన్వెస్టర్లకు ఉన్న ఒకే ఒక్క హోప్? ఫెడరల్ రిజర్వ్, వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయం మాత్రమే. అందుకే, దాని కోసం పెట్టుబడీదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరీ, రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.


# ఈ పదీ అలవాటు చేసుకుంటే.. మీ బ్రెయిన్ పవర్ ఫుల్?!

**చిన్నపాటి వ్యాయామాల నుంచి చన్నీటి స్నానం దాకా ఎన్నో మార్గాలు**

**మెదడుకు పదును పెడుతూ ఉంటే మరింత పవర్**

**ఏమేం చేయాలన్న దానిపై ఆరోగ్య నిపుణులు చేస్తున్న సూచనలివీ..**

పొద్దున్న లేస్తే సవాలక్ష పనులు. ఒత్తిళ్లతో మెదడు మొద్దుబారిపోతుంటుంది. చురుగ్గా ఉండలేకపోతుంటాం. ఏకాగ్రత కుదరదు. కానీ ఈ సమస్యలను తప్పించి మెదడు చురుగ్గా, పవర్ ఫుల్ గా పనిచేసేందుకు పది రకాల అలవాట్లు చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. వీటితో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా శక్తితోపాటు మొత్తంగా మెదడు శక్తిమంతం అవుతుందని వివరిస్తున్నారు. ఆ సూచనలు ఏమిటో చూద్దామా..



### శారీరక కదలికలు, వ్యాయామం

వ్యాయామం, శారీరక కదలికలు శరీరంలో రక్త సరఫరా తగిన విధంగా ఉండేలా చూస్తాయి. ముఖ్యంగా మెదడుకు రక్త సరఫరా పెరిగి.. ఆక్సిజన్, పోషకాలు తగిన స్థాయిలో అందుతాయి. అందుకని మరీ కఠిన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదని.. ఏరోబిక్ వ్యాయామాలు, నడక, జాగింగ్ వంటివి కూడా సరిపోతాయని నిపుణులు చెప్తున్నారు.

### మెదడుకు శక్తినిచ్చే ఆహారం

యాంటీ ఆక్సిడెంట్లు, మంచి ఫ్యాట్స్, విటమిన్లు, మినరల్స్ ఉండే ఆహారం తీసుకుంటే.. మెదడుకు సంబంధించి సమస్యలు నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా కూరగాయలు, బెర్రీస్, చేపలు, డ్రైఫ్రూట్స్ వంటివి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి.

### తగినంత మంచి నిద్ర

మనం నిద్రపోయినప్పుడు మెదడు.. మన జ్ఞాపకాలు, కొత్తగా నేర్చుకున్న అంశాలను క్రమపద్ధతిలో స్టోర్ చేసుకుంటుంది. రోజువారీ ప్రక్రియల్లో ఉత్పత్తయ్యే విష పదార్థాలు, వ్యర్థాలను బయటికి పంపిస్తుంది. అలాగని ఎక్కువ సేపు నిద్రపోవడం కాదు. తగినంత సమయం, పూర్తి గాఢనిద్ర ఉండేలా జాగ్రత్త పడాలి.

### ధ్యానం చేయడం

రోజూ కాసేపు ప్రశాంతంగా కూర్చుని ధ్యానం చేయడం వల్ల మెదడులోని గ్రేమేటర్ పెరుగుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధనల్లో తేలింది. మనం కొత్త విషయాలు నేర్చుకోవడానికి, జ్ఞాపకశక్తికి, ఉద్వేగాలను నియంత్రించుకోవడానికి ఈ గ్రే మేటరే కీలకం.

### సోషల్ యాక్టివిటీస్..

స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలసి సరదాగా గడపడం, హృదయపూర్వక సంబంధ బాంధవ్యాలను నెరపడం కూడా మెదడు చురుగ్గా, శక్తిమంతంగా ఉండటానికి తోడ్పడుతుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. ఈ అలవాటు వృద్ధాప్యంలో మతిమరపు రాకుండా కూడా చూస్తుందట.

### మెదడుకు మేత.. పజిల్స్..

ఏదైనా చదువుతూ ఉండటం, పజిల్స్, కొత్త సబ్జెక్టులను నేర్చుకోవడం వంటివి మెదడు పనితీరును బాగా మెరుగుపరుస్తాయని అమెరికాకు చెందిన నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధనల్లో తేలింది. మెదడుకు ఎప్పుడూ పనిచెప్తుండటం వల్ల న్యూరోప్లాస్టిసిటీ అంటే మెదడు కణాలు యాక్టివ్ గా ఉండటాన్ని పెంచుతుందట.

### కొత్త భాష, కొత్త వాయిద్యం నేర్చుకోవడం..

ఏదైనా కొత్త భాషను, కొత్త వాయిద్యాన్ని నేర్చుకోవడం వంటివి మెదడులోని వివిధ భాగాలను యాక్టివేట్ చేస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. శరీరంలోని చేతులు, కాళ్లు, చర్మం, కళ్లు వంటి అవయవాలను నియంత్రించే సామర్థ్యం మరింత పెరుగుతుందని.. వృద్ధాప్యంలో వచ్చే సమస్యలను ఇది దూరంగా ఉంచుతుందని వివరిస్తున్నారు.

### చేతి రాతను ప్రాక్టీస్ చేయడం

మంచి చేతి రాతను ప్రాక్టీస్ చేయడం కూడా మెదడు పనితీరును, మోటార్ స్కిల్స్ ను పెంచుతుందట. ఇది భాష, ఆలోచనా శక్తి వంటి వాటిని మెరుగుపరుస్తుందట.

### కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం

రోజూ కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం వల్ల శరీరంలో వేగస్ నాడీ స్టిమ్యులేట్ అవుతుందట. నోరాడ్రినలిన్ హార్మోన్ ఉత్పత్తిని పెంచుతుందట. ఇది యాంగ్జైటీని తగ్గించి.. మెదడు చురుగ్గా చేస్తుందట.

### పాజిటివ్ దృక్పథాన్ని పెంచుకోవడం

నెగెటివ్ ఆలోచనలను దూరం పెట్టి.. పాజిటివ్ థింకింగ్ ను పెంచుకోవడం వల్ల శరీరంలో ఒత్తిడికి కారణమయ్యే హార్మోన్లు తగ్గిపోతాయట. మానసిక ఆరోగ్యం బాగుంటే మెదడు పనితీరు బాగుంటుందని.. జీవితకాలం పెరుగుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# ఇవి తిన్నా.. ఇవి తాగినా కూడా బరువు ఇట్టే తగ్గిపోతారు

'తక్కువ పని చేస్తూనే.. ఎక్కువ ఫలితం పొందాలి'.. చాలా మంది మైండ్స్ దీనికే అలవాటు పడ్డయ్. దీనికే స్మార్ట్ వర్క్ అని పేరు పెట్టి కొత్త కొత్త పద్ధతులు కనుగొంటున్నారు. ఇదే ఎక్సర్ సైజ్ కి, హెల్త్ కి కూడా వర్తిస్తుంది. 'అబ్బ వెయిట్ తగ్గాలంటే రోజూ గన్ని కిలోమీటర్లు ఉరకాల్నా? 'అని చాలా మంది గొణుక్కుంటారు. ఇలాంటి వాళ్ల కోసమే తక్కువ ఎఫర్ట్స్ తో బరువు తగ్గేలా, ఆరోగ్యంగా ఉండేలా కొత్త టిప్స్ కనుగొన్నరు కొంతమంది ఫిట్నెస్ నిపుణులు. 'తిన్న క్యాలరీల కంటే ఎక్కువ క్యాలరీలను ఖర్చు చెయ్యాలి'అని అందరికి తెలిసిన సూత్రాన్ని దీనికి అప్లై చేసినరు.



### రెండు పనులు ఒకేసారి

యాక్టివ్ గా ఉండాలంటే ఎక్సర్ సైజ్ చెయ్యాలి. కానీ మీరు టీవీ చూస్తూ బిజీగా ఉంటారు. చెయ్యాలని తెలిసినా.. బద్ధకంతో చెయ్యలేరు. అందుకే
టీవీ చూస్తూనే కొన్ని పుషప్స్ చేయండి
బ్రష్ చేస్తున్నప్పుడు కొన్ని గుంజీలు తీయండి.
లంచ్, డిన్నర్ తర్వాత కనీసం ఓ ఇరవై నుంచి ముప్పై నిమిషాలు పాటలు వింటూ నడవండి.

### మంచి మసాల దినుసులు

మన జీవక్రియకు తోడ్పడే లవంగం, దాల్చిన చెక్క, పసుపు, ఎర్ర మిరియాలు, అల్లం వంటి పదార్థాలు రోజూ మీ డైట్ లో ఉండే విధంగా చూసుకోండి.
లవంగం, దాల్చిన చెక్క రక్తంలో చక్కెరని తగ్గిస్తాయి.
అల్లం చర్మకాంతికి దోహదం చెయ్యటంతో పాటు ఆహారం సంపూర్ణంగా జీర్ణం కావడా నికి ఉపయోగపడుతుంది.
ఎర్ర మిరియాలు రక్త నాళాల పనితీరుని మెరుగుపరుస్తాయి.
పసుపు పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.

### చల్లని నీళ్లు తాగండి

నీళ్ల రుచి ఉష్ణోగ్రతపై ఆధారపడి ఉంటుంది. చల్లని నీళ్లు తాగటం వల్ల ఎలాంటి ఇబ్బంది లేని వారు చల్లని నీళ్లు తాగితే మంచిది. చల్లని నీళ్లు తాగటం వల్ల శరీరంలోని కొన్ని క్యాలరీలు ఖర్చవుతాయి. ఈ పని చెయ్యటం అంత కష్టమైనదేం కాదు. ఒక గ్లాసు చల్లని నీళ్లు తాగితే 10 నుంచి 15 క్యాలరీలు ఖర్చ వుతాయి. బరువు తగ్గటానికి చల్లని ఆహారం తీసుకోవడాన్ని ఐస్ డైట్ అని కూడా అంటారు. చల్లని ఆహారం తీసుకోవడం వల్ల శరీరం వేడె క్కడానికి కొన్ని క్యాలరీలను ఖర్చు చేస్తుంది.

### కొంచెం నడుస్తూ

ఇది చాలా ఈజీ పని. లంచ్ తర్వాత కొద్దిసేపు అలా ఎండలో నడవండి. ఇలా రోజూ చెయ్యటం వల్ల రక్త నాళాల పనితీరు మెరుగవ్వడమే కాకుండా.. మీ శరీరంలో వస్తున్న మార్పుని తక్కువ సమయంలోనే గుర్తుపడతారు.

### కళ్లని మోసం చెయ్యండి

తక్కువ పదార్థాలు ఎక్కువ సేపు తినడం వల్ల మీరు ఈజీగా బరువు తగ్గుతారు. ఇది మీ కళ్లని.. పొట్టని మోసం చెయ్యటం ద్వారానే .. సాధ్యమవుతుంది. మీ పదార్థాలను చిన్న చిన్న పీసులుగా కట్ చేసుకోండి. వాటిని చిన్న ప్లేట్ల లో పెట్టుకుని తినండి.

### వీటిని మర్చిపోండి

కొన్ని ఆహార పదార్థాలను విడిచిపెడితేనే మీ శరీ రానికి పట్టిన ఫ్యాటీ వదులుతుంది. ఇందుకు మీరు కొన్ని పదార్థాలను శాశ్వతంగా మర్చిపోతే మంచిది. 'ఒక్క సారి ఊహించుకోండి... మీరు చాక్లెట్ ని తినడం మానెయ్యగలరా?", చాక్లెట్ ను తొందరగా మర్చిపోవడం కష్టమే. అందుకే కొంచెం కొంచెం తినడం తగ్గిస్తూ వెళ్లండి. అలాగే స్వీట్స్ ని కూడా. శరీరానికి రోజుకు 500 క్యాలరీలు అవసరం. దీంతో పాటు వారానికి ఒక రోజు జీర్ణాశయానికి ప్లేట్ రెస్ట్ కావాలని న్యూట్రి షన్స్ అంటున్నారు. దీనికి తగ్గట్టుగా డైట్ ని ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

### తక్కువ క్యాలరీలు

యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. భోజనానికి 15 నిమిషాల ముందు యాపిల్స్ తినడం వల్ల తక్కువ తింటారు. దీని వల్ల రోజు మొత్తంలో మీరు తీసుకునే ఆహారంలో దాదాపు 200 క్యాలరీల వరకు తగ్గుతాయి.



**కృతి సనన్ వైట్‌లో ఎలిగెంట్‌గా కనిపిస్తోంది**

# పిక్‌టాక్ : కాఫీ విత్ క్యూట్ నభా

పదేళ్ల క్రితం కన్నడ సినిమాలతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నభా నటేష్ తెలుగులో 2018లో నన్ను దోచుకుందువటే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. సుధీర్ బాబు హీరోగా నటించిన ఆ సినిమా కమర్షియల్‌గా అంతంత మాత్రమే ఆడినా నభా నటేష్‌కి మాత్రం మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. పక్కింటి అమ్మాయి అనే తరహాలో నటించడంతో పాటు, కొన్ని సీన్స్‌లో ఇలాంటి అమ్మాయిలు కావాలి, ఈతరం అబ్బాయిలకు ఇలాంటి అమ్మాయిలు అయితేనే బాగుంటుంది అనిపించేలా నటించింది. తెలుగులో ఆ సినిమాతో గుర్తింపు సొంతం చేసుకున్న నభా నటేష్ తక్కువ సమయంలోనే డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దృష్టిలో పడటంతో పెద్ద ఆఫర్ దక్కింది.

ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్‌గా నభా నటేష్ నటించిన విషయం తెల్సిందే. తక్కువ సమయంలోనే ఈమెకి టాలీవుడ్‌లో పాపులారిటీ దక్కడంతో ఎక్కువ సినిమాలు చేసే అవకాశం దక్కించుకుంది. అయితే కరోనా కారణంగా ఈమె ఆ మధ్య కాస్త స్లో అయి తిరిగి పుంజుకుంది. గత ఏడాది డార్లింగ్ అనే వెబ్ మూవీలో నటించడం ద్వారా నటిగా మరోసారి తన ప్రతిభను చూపించే అవకాశం దక్కించుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు నటన ప్రతిభ ఉండటం వల్ల నభా నటేష్ హీరోయిన్‌గా మంచి భవిష్యత్తు ఉందని అంటారు.లక్ కలిసి రాకపోవడంతో ఎక్కువ సినిమాలు చేయలేక పోయినా ఇలాంటి అందమైన క్యూట్ ఫోటోలను షేర్ చేసినప్పుడు తప్పకుండా నభా నటేష్ ముందు ముందు అయినా స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలుగుతుందని, తప్పకుండా మంచి ఆఫర్లు వస్తాయని అంతా అంటూ ఉంటారు. తాజాగా ఈమె కాఫీ టేబుల్ పై పెట్టుకుని క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. కాఫీ విత్ క్యూట్ నభా అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత క్యూట్ ముద్దుగుమ్మ ఖాళీ లేకుండా సినిమాలు చేయాలి. కానీ ఈమె మాత్రం అంత బిజీగా కనిపించడం లేదని కొందరు అంటున్నారు.కర్ణాటకలో పుట్టి పెరిగిన నభా నటేష్ ఉడిపిలోని కాలేజ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. జాతీయ అవార్డు గ్రహీత ప్రకాష్ బెలవాడి ఆధ్వర్యంలో నాటకాల్లో నటించడంతో పాటు మోడలింగ్ ప్రారంభించింది. అక్కడ నుంచి వరుసగా సినిమాల్లో ఆఫర్లు సొంతం చేసుకుంది. భరతనాట్యంలో శిక్షణ తీసుకున్న కారణంగా ఈమె సినిమాల్లో డాన్స్‌తో మెప్పిస్తుంది. తెలుగులో ఈమె త్వరలో ఒక సినిమాకు సైన్ చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం చర్చల దశలో ఆ సినిమా ఉన్నట్లు తెలుస్తోంది.



# ప్రశాంత్ నీల్ దృష్టిలో వాళ్లంతా బ్యాడ్ డైరెక్టర్స్!

ప్రశాంత్ నీల్ నేడు పాన్ ఇండియాలో ఓ సంచలనం. రాజమౌళి తర్వాత ఆ రేంజ్ డైరెక్టర్ ఎవరంటే? ప్రశాంత్ నీల్ పేరు చెబుతారంతా. తెలుగు మూలాలున్న కన్నడిగా అన్న సంగతి తెలిసిందే. కేజీఎఫ్ - సలార్ - లాంటి విజయాలతో పాన్ ఇండియాలో సృష్టించిన సంచలనాలతోనే ఇది సాధ్యమైంది. ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో ఓ సినిమా చేస్తున్నాడు. అలాగే నీల్ వరల్డ్ నుంచి మరిన్ని సీక్వెల్స్ కూడా రాబోతున్నాయి దర్శకుడిగా ప్రశాంత్ నీల్ తొలి చిత్రం -ఉగ్రం-.



ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఈ సక్సెస్ తోనే పాన్ ఇండియాలో - కేజీఎఫ్- చిత్రం చేసి సక్సెస్ అందుకున్నాడు. అయితే ప్రశాంత్ నీల్ డైరెక్టర్ కాక ముందు? అప్పటి డైరెక్టర్లు చేసే చిత్రాలు చూసి ఇవేం సినిమాలు అనుకునేవాడుట. ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో వాళ్లందర్నీ బ్యాడ్ డైరెక్టర్స్ గా భావించాడుట. ఇండస్ట్రీలో సినిమాలు తీసే విధానం మారాలని భావించేవాడుట.

కానీ ఓ సినిమా తీయడం అన్నది ఎంత కష్టం అన్నది తర్వాతే తెలిసొచ్చిందన్నాడు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసాడు. సినిమా చూడటం తేలికైన పని. కానీ తెరకెక్కించడం చాలా కష్టం.

2014 లో - ఉగ్రం- షూటింగ్ ప్రారంభం కాకముందు మేకింగ్ పరంగా మార్పులు రావాలని భావించాను. కానీ చిత్రీకరణ కొంత భాగం పూర్తయ్యాక అసలు విషయం అర్థమైంది.ఈ సినిమా 10 మంది చూసినా చాలు అని. సినిమా నిర్మాణానికి టీమ్ అర్క్ అవసరం. అప్పుడే విజయం సాధించగలం. అందుకే ఫిల్మ్ మేకింగ్ అనేది టెన్నిస్‌లాంటిది కాదు క్రికెట్‌లాంటిది. జట్టుగా పని చేయాల్సి ఉంటుంది. అప్పట్లో సినిమాలు చేసిన వాళ్లంతా ఎంత గొప్ప వాళ్లో అర్దమవుతుంది. నా భావన పూర్తిగా తప్పు- అని ప్రశాంత్ నీల్ అన్నారు.



**కృతి సనన్ నెయిల్స్ బ్లాక్ లుక్**



**మేఘా శుక్లా తన లేటెస్ట్ ఫోటోలతో ఇంటర్నెట్‌లో ఫైర్ చేసింది**